VISALAANDHRA Phone 6376

ఓ మ్ యం

Regd. No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 17. సంచిక 135 | విజయవాడ 25-8-1957 శుక్రవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు: ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజెంటు ద్వారా | | పోస్టు ద్వారా |
|---|---|---|---|
| నెలకు | రు. 3-75 | ... | రు. 4-25 |
| 3 నెలలకు | రు. 11-25 | ... | రు. 12-75 |
| 6 నెలలకు | రు. 22-00 | ... | రు. 25-50 |
| సంవత్సరానికి | రు. 44-00 | ... | రు. 51-00 |

Liberty SHIRTS & BUSH SHIRTS.
నా ఆకర్షణీయమైన దుస్తులకు!
కారణము
మాజేటి రామమోహన్‌రావు
మెయిన్ బజార్, విజయవాడ-1.
ఫోన్: 6322

# కేంద్రం వివక్షకు నిరసనగా బెంగాల్ బంద్

## కలకత్తాలోను, ఇతర ప్రాంతాల్లోనూ సర్వ పౌర కార్యకలాపాలు స్తంభన

## ఐక్యసంఘటన, సంగ్రామ సమితుల పిలుపుకు సర్వప్రజల సహకారం

కలకత్తా, ఆగస్టు 24

రాష్ట్రీయ సంగ్రామ సమితి తోడ్పాటుతో, రాష్ట్రంలో పాలకపక్షమైన ఐక్య సంఘటన యిచ్చిన పిలుపు ననుసరించి యీ రోజు తెల్లవారు జామున 5 గంటల నుంచి బెంగాల్ బంద్ జయప్రదంగా ప్రారంభమైంది.

కలకత్తాలోనూ, రాష్ట్రమంతటా అన్ని రకాల కార్యకలాపాలు పూర్తిగా నిలిచి పోయాయి.

పశ్చిమబెంగాల్ ప్యాయస్థమైన అవసరాల పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యభావానికి నిరసనగా నిరసన తెలియజేసేందుకూ ఐక్య సంఘటన ప్రభుత్వంపై కాంగ్రెసు అవివ్యక్త విరోధులూ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకూ, ఆకలి స్కాముల పైనా, చీకటి వ్యాపారుల పైనా ప్రభుత్వం ఆరంభించిన ఉద్యమానికి తోడ్పాటు ఇచ్చేందుకు నేటి కార్యాచరణ తల పెట్టబడిందని బంద్ నిర్వాహకులు ప్రకటించారు.

నేడు కలకత్తాలో విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, ఆరోగ్య సదుపాయాలు మినహా, మిగతా కార్యకలాపాలన్నీ పూర్తిగా నిలిచి పోయాయి. పరిశ్రమలు, రోడ్డు రవాణా, విద్యాసంస్థలూ యావత్తూ నిలిచి పోయాయి. నగరంలో ఎక్కడా బస్సులు, ట్రాములు, ప్రయివేటు వాహనాలు సైతం కన్పించటం లేదు.

### విద్యాలయాలు బంద్

విద్యాసంస్థలన్నింటికీ ప్రభుత్వం యీ రోజు సెలవు ప్రకటించింది. ఈరోజు జరుగవలసివున్న విశ్వవిద్యాలయ పరీక్షలు అన్నీ కూడా నిలిపివేశారు.

### విమాన సర్వీసుల నిలిపివేత

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ నిర్వహించే విమాన సర్వీసులన్నింటినీ, యీ బంద్ జరిగే 24 గంటల వ్యవధిలోను నిలిపివేశారు.

### పత్రికలు మూసివేత

ఈ రోజు పత్రికల ప్రచురణ కూడా నిలిచిపోయింది. కలకత్తా బంద్ చరిత్రలో పత్రికల ప్రచురణ నిలిపివేయటం యిదే ప్రథమం.

### రైళ్ళ రాకపోకలకు అంతరాయం

రైల్వేశాఖ అధికారులు ఈరోజు ఉదయం ... హౌరా డివిజన్‌లో కొన్ని రైళ్లను నడపడానికి ప్రయత్నించినట్లు తెలిసినా ... ప్రజలు రైలు పట్టాలపై బైఠాయించారు.

[illegible]

### మార్కెట్లు - స్టాక్ ఎక్స్ఛేంజి బంద్

ఈరోజు ఉదయం మామూలుగానే కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి తెరిచారు. కాని వ్యాపారస్థులెవరూ లేక వ్యాపారం సాగలేదు. మిగతా మార్కెట్లలో కూడా వ్యాపారం బొత్తిగా లేకపోయింది.

### బ్యాంకులు

నగరంలోని బ్యాంకులన్నింటినీ మామూలు ప్రకారం ఉదయం 9.30 గంటలకే తెరిచారు. కాని పై అధికారులు మినహా క్రింది ఉద్యోగులు ఆఫీసులకు రాలేదు. ఖాతాదారులు బ్యాంకు గడప త్రొక్కలేదు.

కొన్ని వాణిజ్య బ్యాంకుల అధికారులు కొందరు యీరోజు చాలా చీకటి వుండగానే తమ కార్యాలయాలకు చేరుకున్నారు. మరి కొందరేమో నిన్న రాత్రినుంచే యిక్కడ

(మిగతా 6 వ పేజీలో)

### విజయవాడలో విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల విజయం

విజయవాడ, ఆగస్టు 24

విజయవాడ (గాంధీనగరం) యస్. కె. పి. వి. హిందూ హైస్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలలో మొత్తం అన్ని స్థానాలకు విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థులు మూడింటిలో గెలుపొందారు. గెలుపొందినవారి పేర్లు: శ్రీ వి. ... రామయ్య (లైబ్రరీ సెక్రటరి), కుమారి మీనాక్షి (హౌస్ అండ్ క్రాఫ్టు) ... కుమారి (గేమ్సు)

### రాష్ట్రపతి హైదరాబాద్ ఆగమనం

హైదరాబాద్, ఆగస్టు 24

బొంబాయి. పూనా నగరాలలో 3 రోజుల పర్యటన పూర్తిచేసుకొని రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ ఈ రోజు హైదరాబాద్ చేరుకున్నారు.

కనీస కార్యక్రమ ప్రాతిపదికపై

## వామపక్ష పార్టీల, ప్రజాతంత్రశక్తుల ఐక్యత

### నేటి తక్షణావసరమని పత్రికా గోష్ఠిలో శ్రీ రాజశేఖరరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 24

బాధలకు గురవుతున్న ప్రజలకు తక్షణ సహాయం అందివ్వడానికి దేశంలోని ప్రస్తుత ఆర్థిక స్తంభనను తొలగించి ముందుకు పోవడానికి కనీస కార్యక్రమంపై వామపక్షపార్టీలు, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాటం జరపడం తక్షణావసరమని కమ్యూనిస్టు పార్టీ భావిస్తోందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి రాజశేఖరరెడ్డి నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

[illegible]

### అధిక ధరల నిరసన హర్తాళ్

గుంటూరులో 23 వ తేదీన మూతపడిన దుకాణాల దృశ్యం

గుంటూరులో హర్తాళ్

## అధిక ధరలకు నిరసనగా 6 వేల మంది విద్యార్థుల ప్రదర్శన

### కలెక్టర్‌కు మెమొరాండం

గుంటూరు, ఆగస్టు 24

అధిక ధరలను నిరసిస్తూ గుంటూరు హైస్కూలు, కాలేజీలకు చెందిన ఆరు వేల మంది విద్యార్థులు నేడిక్కడ ఊరేగింపు జరిపి హర్తాళ్‌ను జయప్రదం గావించారు.

ఉదయం 10½ గంటలకు ఊరేగింపు ప్రారంభం అయ్యింది. పట్టణంలోని అనేక దుకాణాలు మూసివేశారు.

విద్యార్థులు కలెక్టర్‌ను కలుసుకొని హోటల్ తదితర సంస్థల అధిక ధరల నుండి ఒక మెమొరాండం సమర్పించారు.

రేపు హోటల్ యజమానుల సంఘ ప్రతినిధులతో సమావేశం జరిపి యీ విషయాలు చర్చిస్తానని కలెక్టర్ చెప్పారు.

ఊరేగింపు జరుపుతున్న విద్యార్థుల వెంట నాలుగైదు పోలీసు వ్యానులు నడిచాయి.

### భారత సర్వ సేనాని యుగోస్లావియా పయనం

బొంబాయి, ఆగస్టు 24

యుగోస్లావియాలో సుహృద్భావ పర్యటన జరపడానికి భారత సర్వసైన్యాధ్యక్షులు జనరల్ పి. పి. కుమారమంగళం నేడు విమానంలో బయలుదేరి వెళ్లారు.

ఆయన వెంట ఆయన సతీమణి, సైనిక వ్యవహారాల అసిస్టెంటు లెఫ్టినెంట్ కల్నల్ యం. యస్. ప్రార్ వున్నారు.

### సెప్టెంబరు 6 నుండి పశ్చిమ యూరప్‌లో మురార్జీ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24

సెప్టెంబరు 6 వ తేదీ నుండి డిప్యూటీ ప్రధాని మురార్జీ దేశాయి పశ్చిమ యూరప్‌లో పర్యటనకు బయలుదేరి వెళ్తున్నారు.

మూడు వారాలపాటు మురార్జీ యూరప్‌లో పర్యటిస్తారు.

బ్రిటన్‌లో నాల్గురోజులుంటారు. కామన్‌వెల్తు విదేశాంగ మంత్రుల సభలోనూ, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలోనూ పాల్గొంటారు. ప్రపంచ బ్యాంక్ సమావేశానికి హాజరవుతారు.

తర్వాత అమెరికాలో, దానితోపాటు పశ్చిమ జర్మనీ, మరో రెండు మూడు యూరప్ దేశాలలో పర్యటిస్తారు.

భారతదేశానికి ఆర్థిక సాయం ఇతోధికంగా చేయవలసిందిగా ప్రపంచ బ్యాంక్ సభ్య దేశాలను కోరటానికి ఈ పర్యటనను మురార్జీ వినియోగించుకుంటారని అధికార వర్గాలు వారన్నారు.

### "తిండి దొంగలకు, కాంగ్రెస్ పార్టీకి బంద్ ఒక కొరడాదెబ్బ"

బెంగాల్ ప్రజలకు ఐక్య సంఘటన అభినందనలు

కలకత్తా, ఆగస్టు 24

సార్వత్రిక సమ్మెను, హర్తాళ్‌ను జయప్రదంగా నిర్వహించిన బెంగాల్ ప్రజలకు బెంగాల్ ఐక్యసంఘటన హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

పశ్చిమ బెంగాల్ చరిత్రలో, యిదివరకెన్నడూ ఇంత శాంతియుతంగా, క్రమశిక్షణతో సార్వత్రిక సమ్మె జరుగలేదని తెలుపుతూ ఒక ప్రకటన యిచ్చింది.

బెంగాల్ ప్రజలనుచూసి ఐక్యసంఘటన గర్విస్తున్నదని తెలిపింది.

"ప్రజలకు అత్యావశ్యకమైన ఆహారాన్ని దొంగిలిస్తూ గందరగోళం సృష్టిస్తున్న తిండి దొంగలకు, బ్లాక్ మార్కెట్ దారులకు, దొంగ వ్యాపారస్తులు, కాంగ్రెసు పార్టీ యితర అభివృద్ధి విరోధకులకూ ప్రజలు చేసిన హెచ్చరికే యీ బంద్" అని ఐక్య సంఘటన ప్రకటనలో తెలిపింది.

## అమెరికా సైనికుల పాలిట మృత్యుగహ్వరమైన వియత్నాం

సైగాన్, ఆగస్టు 24

అమెరికా సైనికులతో పాలిట వియత్నాం ఒక పెద్ద మృత్యుగహ్వరంగా మారిందని, సైగాన్‌లోని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు ఈ రోజు అన్నారు. నిబటీకంటే ఈ ఏడాది అమెరికా సైనిక మరణాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని. ఇప్పటికే మొత్తం 90 వేల మంది సైనికులను అమెరికా నష్టపోయిందని ఆయన చెప్పారు.

గత వారం దక్షిణ వియత్నాం ఉత్తర రాష్ట్రంలో జరిగిన భీకర పోరాటాల్లో 109 గురు అమెరికన్ సైనికులు హతులయ్యారు. 883 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ వారాంతానికి యుద్ధరంగంలో హతులైన అమెరికా సైనికుల సంఖ్య 77,613 అన్ని చెప్పారు.

ఉత్తర వియత్నాం సైనికులుగాని, వియత్‌కాంగ్ గెరిల్లాలుగాని ఇప్పటికి 2 లక్షల మంది పైగా గాయపడటంగాని, మరణించటంగాని జరిగిందన్నారు.

గత వారంలో అమెరికా సైనికులతోపాటు 172 మంది సైగాన్ ప్రభుత్వ సైనికులు మరణించారు. 583 మంది గాయపడ్డారు.

నిన్న ఒక్క రోజుకే దక్షిణ వియత్నాంలో 6 అమెరికన్ విమానాలు ధ్వంసం అయినాయి. ఇదీగాక హానోయ్ పైకి దాడికి వెళ్ళిన 8 విమానాలు కూలిపోయాయి.

హనోయ్, హైఫాంగులు మినహా ఉత్తర వియత్నాంకు చెందిన అన్ని నగరాలను అమెరికా విమానాలు ధ్వంసం చేశాయని సోవియట్ పత్రిక ప్రావ్దా విలేకరి ఈ రోజు వ్రాశారు.

అమెరికా విమానాలు నిరవధికంగా అగ్నివర్షం కురిపిస్తున్నా, వియత్నాం ప్రజల సమరోత్సాహం ఏమాత్రం చలించటం లేదని ఆ విలేకరి వ్రాశారు.

[illegible]

## సెప్టెంబరు 10 అర్ధరాత్రినుంచి కేంద్ర ఉద్యోగుల సమ్మె

### పి అండ్ టి ఉద్యోగుల సమాఖ్య చే సమ్మె నోటీస్ జారీ: ఇంతవరకు శ్రీ మురార్జీ దేశాయి మొండి వైఖరి వీడనాడని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

[illegible]

## ముఖ్య ఆర్థిక సమస్యలపై త్వరలో నిర్ణయం

### మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24

[illegible]

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

# నూతన పరిస్థితులు నూతన మార్గాలు

ఆఖరి క్షణంలో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పశ్చిమ బెంగాల్‌కు ఆగస్టు నెలకు గాను మొత్తం లక్ష 5 వేల టన్నుల ఆహార ధాన్యాలను పంపడానికి నిర్ణయించింది. కనుక ప్రధాని ఇంటి ఎదుట పశ్చిమ బెంగాల్ మంత్రులు తలపెట్టిన సత్యాగ్రహం ఆగిపోయింది.

ఆగస్టు నెల అప్పుడే ముగిసి పోతున్నది. వాగ్దానం చేయటం ఒక వంతు. ఆ ధాన్యం ఢిల్లీ నుండి కదలి కలకత్తా చేరటం ఒక వంతు. కేంద్ర ప్రభుత్వ వాగ్దానాలు అమలు జరగకుండా అడుగడుగునా ఏవో అడ్డంకులు ఏర్పడటం మామూలు. కనుక ఐక్య సంఘటన పక్షం తల పెట్టిన సమ్మె, హర్తాళ్ళు మాత్రం నేడు బెంగాల్ అంతటా జరుగుతున్నాయి.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వమే ఈ విధంగా సమ్మెకు పిలుపివ్వడమేమిటి? రాష్ట్ర మంత్రులు స్వయంగా సత్యాగ్రహానికి పూనుకోవడమేమిటి? ఇందుకు కేంద్ర ప్రభుత్వం లొంగిరావడమేమిటి? ఇదంతా బెదిరింపులకు లొంగినట్లు కాదా? ఈ రోజు బెంగాల్ అనుసరించిన మార్గం ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించవచ్చు కదా? అని కాంగ్రెసు వర్గాలు, వారి పత్రికలు, ఈ ఉదంతంపై పెదబొబ్బలు సాగిస్తున్నాయి.

నిజమే, ఒక రాష్ట్ర ప్రభుత్వ బాధ్యులు తమకు తామై సమ్మెకు పిలుపివ్వవలసి రావటం అపూర్వమే. కాని నేడు మనం అట్టి అపూర్వమైన నూతన పరిస్థితులలో నివసిస్తున్నాము.

ప్రజలకు తిండి, గింజలను అందించలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే హక్కులేదు. ఇది కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రభుత్వాలు రెంటికీ సమానంగానే వర్తిస్తుంది. కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ నైతిక బాధ్యతను గుర్తించటంలేదు. పశ్చిమ బెంగాల్ వంటి కాంగ్రెసేతర ప్రభుత్వాలు తమపైగల నైతిక బాధ్యతను గుర్తించి, ఏదిఏమైనా ప్రజలకు ఆహార ధాన్యాలను సప్లయి చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నవి.

మొదట్లో ధాన్యం లేదు లేదు అన్న కేంద్ర ప్రభుత్వం ఆఖరు క్షణంలో దిగి రావటంలోనే, కాంగ్రెసు ప్రభుత్వ మోసకారితనం కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల వివక్ష ద్యోతకమౌతున్నది.

బెంగాల్, కేరళ, బీహార్ వంటి అన్ని కాంగ్రెసేతర రాష్ట్రాల పట్ల ఇది వ్యక్తమౌతున్నది.

దేశంలో ఒక మేరకు ఆహార కొరత ఉన్నమాట నిజం. దానిని నివారించటానికి కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవలసింది పోయి కేవలం అమెరికా ఆహార ధాన్యాలపై ఎందుకు ఆధారపడాలి? డబ్బు చెల్లించైనాసరే, ఇతర దేశాలనుండి ఆహార ధాన్యాలను ఎందుకు దిగుమతి చేసుకోరాదు?

పండిన ధాన్యం సక్రమంగా పంపిణీ కావాలంటే టోకు ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలి. కేంద్రం ధన సహాయం చేస్తేగాని రాష్ట్రాలు ఇందుకు పూనుకోలేవు. బ్యాంకులను, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేస్తేగాని కేంద్రానికి తగినంత ధనం రాదు. తమ గుత్త పెట్టుబడిదారీ అనుకూల విధానాలను మార్చుకుంటేగాని ప్రభుత్వం ఈ పని చేయజాలదు.

కుండలో బువ్వ తరగకూడదు, పిల్లవాని ఆకలి తీరాలి అంటే జరిగే పనికాదు. ఆర్థిక రంగంలో గుత్తపెట్టుబడిదారీ ఆర్థిక సంబంధాలచట్రం యథాతథంగా ఉన్నంత వరకు ఆహార సమస్య పరిష్కారం కాదు. ఆహారసమస్య పరిష్కారం కానంత వరకూ దేశవ్యాపిత ఆందోళనా పోరాటాలు తప్పవు.

కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలు సైతం ఇందులో భాగస్వాములౌతున్నాయంటే అందుకు కారణం ఈ నూతన పరిస్థితిని ఆ ప్రభుత్వాలు గుర్తించటమే.

ఈ కీలకాంశాన్ని గుర్తించక రాష్ట్రమంత్రులే సత్యాగ్రహం చేయటమేమిటి? రాష్ట్ర ప్రభుత్వ బాధ్యులే సమ్మెకు పిలుపివ్వడమేమిటి? అని విస్తుపోతున్నట్లు కొన్ని వర్గాలు ప్రశ్నించటం, కాలంతీరిన మనస్తత్వానికి చిహ్నం మాత్రమే.

గుత్తవర్గాల స్వార్థ ప్రయోజనాల రక్షణకు, పతనమౌతున్న కాంగ్రెసు అధికారాన్ని నిలబెట్టాలనే తాపత్రయానికి మాత్రమే ఈ ధోరణి తార్కాణం.

# భారత, రుమేనియా స్నేహ సంబంధాలు

## రుమేనియా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంతో ఆ దేశ రాయబారి రేడిమో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

రుమేనియాదేశం భారత్‌తో సుహృద్భావాన్ని పెంచుకుంటోందని ఆర్థిక, సాంస్కృతిక, విషయాలలోను, పెట్రోలియం వ్యాపార విషయంలోను ఎన్నో ఒప్పందాలను కుదుర్చుకొందనీ రుమేనియా రాయబారి అరెల్ ఆర్డెలాను నేటిరాత్రి అన్నారు.

రుమేనియా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి ఢిల్లీ ప్రసారం చేసిన ప్రసంగంలో మాట్లాడుతూ, ఆయన ఈవిషయాన్ని చెప్పారు.

ఇటీవల జరిగిన రుమేనియా స్వాతంత్ర్య శిక్షణ సమావేశంలో భారత్‌తోగల సుహృద్భావ సంబంధాలను అందరూ హర్షించారని ఆర్డెలాను తెలిపారు.

భవిష్యత్తులో కూడా ఈ సంబంధాలు మరింత అభివృద్ధిచెంది పటిష్టం కాగలవని తాను విశ్వసిస్తున్నానన్నారు.

ఫాసిస్టు దాసినత్వంనుండివిముక్తిపొందిన అనంతరం 23 సంవత్సరాలలో తనదేశం సాధించిన విజయాలను ఆయన వివరించారు.

ఇప్పుడు రుమేనియా 75 దేశాలతో దౌత్య సంబంధాలు కలిగి ఉంది. వందకుపైగా దేశాలతో ఆర్థిక సంబంధాలను పెంచుకొంది అని ఆయన వివరించారు.

తమదేశంలో సోషలిస్టు విధానం విజయం పొందిందనీ, వ్యక్తిని వ్యక్తి పీడించేవిధానం తొలగింపబడిందనీ ఉద్ఘాటించారు.

గడచిన రెండు దశాబ్దాల ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానంవల్ల పారిశ్రామిక ఉత్పత్తిలో సాలీనా సరాసరి పెంపుదల 13 శాతంపైగా పెరుగుతోంది.

ఆధునిక సాంకేతిక విధానాలు అమలు జరిపి పట్టణాలను, జిల్లాలను అభివృద్ధిపరచటం మూలంగా జాతీయ ఆర్థిక విధానాలలో సృజనాత్మక సరళి ప్రవేశించడం జరిగింది. 1960 నుండి ఈ ఆరు సంవత్సరాలలో రుమేనియా విదేశీ వ్యాపారం 75 శాతం కన్నా ఎక్కువ పెరిగింది, అని ఆరెల్ ఆర్డెలాను తెలియజేశారు.

కలకత్తా, ఆగస్టు 24

కాంగ్రెసేతర మంత్రుల ప్రసంగాలను ప్రసారంచేసే విషయం ఢిల్లీలో కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా, పశ్చిమబెంగాల్ సమాచార మంత్రి శ్రీ సోమనాథ్ లాహిరిలు నిన్న చర్చించారు.

# వియత్నాంలో చైనా అమెరికాల మిలాఖత్

## సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' విమర్శ

మాస్కో, ఆగస్టు 24

వియత్నాం యుద్ధంలో అమెరికా, చైనాలు మిలాఖత్ అయ్యాయని సోవియట్ యూనియన్ నిన్న విమర్శించింది.

అమెరికా నుండి వచ్చిన అన్ని సోవియట్ వ్యతిరేక ప్రచారంలోనూ మిలాఖత్ అయ్యారని పేర్కొన్నది.

వియత్నాం విషయంలో ఉభయపక్షాలు ఒక లాలూచీ ఒప్పందానికి వచ్చాయని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా రాసింది. దీని ప్రకారం "వియత్నాం పోరాటంలో మీరు మమ్మల్ని అటకాయించవద్దు, మేము మిమ్మల్ని తాకం" అని వాషింగ్టన్ చెప్పిందని పేర్కొన్నది.

సోవియట్ ఒకవైపు అమెరికా యుద్ధ విమానాలు రెండు చైనా గగనతలాన్ని అతిక్రమించినందుకు వైట్‌హౌస్ పెకింగ్‌కు క్షమాపణ అతి త్వరితంగా చెప్పటం ఈ ఒప్పందం ఫలితమేనని పేర్కొన్నది. ఆ రెండు యుద్ధ విమానాలను చైనా కూల్చివేసిన విషయం పాఠకులకు విదితమే.

పోలెండ్‌లోని అమెరికా, చైనా రాయబారులు వార్సాలో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ వియత్నాం యుద్ధంలో అమెరికా నూతన విస్తరణలను గురించి చర్చిస్తున్నారనీ, తమ వైఖరులను వివరించుకుంటున్నారని సోవియట్ పత్రికలు ఇదివరకే రాశాయి.

# హైదరాబాద్‌లో ఆగస్టు 26 న బహిరంగ సభ

## 'కాపిటల్' గ్రంథం శతవార్షికోత్సవాలలో భాగంగా

హైదరాబాద్, ఆగస్టు 24

'కాపిటల్' గ్రంథం శత వార్షికోత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని మార్క్సిస్టు అధ్యయన సంఘం ఆగస్టు 26న తేదీన ఏ.యం.బి. యస్. హాల్‌లో బహిరంగసభ జరపాలని నిర్ణయించింది. సుల్తాన్ బజారులోని ఈ హాలులో సాయంత్రం 6 గం॥కు సభ ప్రారంభమవుతుంది. ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త డాక్టర్ ఆధికారి ప్రధాన వక్తగా హాజరవటం ముదావహం. శ్రీ పింగళి రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

మార్క్సిస్టు అధ్యయన సంఘం అధ్యక్షుడు శ్రీ మోహన్‌సేన్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఆయన ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

1867 ఆగస్టు 16 వతేదీన 'దాస్ కాపిటల్' ప్రథమ సంపుటి ప్రచురింపబడింది. శాస్త్రీయ కమ్యూనిజం వ్యవస్థాపకులు కారల్ మార్క్స్ మహత్తర కృషిద్వారా వెలువడిన ఈ గ్రంథం ప్రపంచంలోని అన్ని దేశాలలోను మానవ విముక్తికొరకు పోరాడుతున్న యోధులలో ఉత్తేజాన్ని రేకెత్తించింది. ఇది శోషిత వర్గాల మన విజయాలకు పునాది ఏసింది. మానవులు అనాదినుంచి కంటున్న కలలను నిజం చేసుకొనేందుకు పోరాడుతున్న అన్ని వర్గాల ప్రజలకు శ్రామికవర్గం నాయకత్వం వహించవలసిన అవసరాన్ని ప్రకటించింది.

ఈ మహత్తర గ్రంథంయొక్క శత వార్షికోత్సవం సందర్భంగా మార్క్సిస్టు సిద్ధాంతాలయందు ఆసక్తి కలిగినవారు, భారతదేశంలోని ఇతర అభ్యుదయకాముకులు ముందుకు వచ్చి ఈ గ్రంథానికి ప్రాచుర్యం కలిగించవలసిన అవసరం ఎంతైనావుంది. భారతప్రజలు అత్యవసరంగా భవిష్యత్తును మార్గాన్ని శోధిస్తున్న ఈ దశలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నది.

భారత దేశ భవిష్యత్తుకు సంబంధించిన వారందరూ, మార్క్సిజం ప్రాథమిక సిద్ధాంతాన్ని తెలుసుకొనేందుకు హైదరాబాద్‌లో జరిగే ఈసభనుపయోగించుకోవలసినది. ఈ సభను చరిత్రలో చిరస్మరణీయమైన ఘటనగా చేయండి.

# కేరళలో సబరిగిరి విద్యుత్ కర్మాగారం

## 28 న ఉపరాష్ట్రపతిచే ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ఆగస్టు 28 సోమవారం నాడు 3 లక్షల కిలోవాట్లవిద్యుత్తు తయారీ కేరళలోని సబరిగిరి హైడ్రో విద్యుదుత్పత్తి కర్మాగారానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రారంభోత్సవానికి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అధ్యక్షత వహిస్తారు. ఇది భారత దేశంలోని అతి పెద్ద ప్రాజెక్టులలో ఒకటి.

పంబ, కక్కి అనే రెండు చిన్న నదీ ప్రవాహాల నుండి ఈ శక్తిని ఉత్పత్తి చేస్తారు. ఈ నదుల కొన్నివేల అడుగుల ఎత్తునుండి పశ్చిమఘాట్‌లలోనికి ప్రవహిస్తాయి.

ఈ ప్రాజెక్టుకయ్యే ప్రాజెక్టు పూర్తిగా కేరళ ఇంజనీర్లు చేతనే నిర్మింపబడెను.

[illegible]

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అమెరికా వారి ధన సహాయం ఉపయోగించబడింది.

# రాష్ట్రపతిచే మహారాష్ట్ర గ్రంథాల విడుదల

పూనా, ఆగస్టు 23

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నేడు రెండు మరాఠీ గ్రంథాలను ప్రముఖ రాష్ట్రం విడుదల చేశారు.

శ్రీ ఆప్టే సంపాదకత్వంలో వెలువడిన "మహారాష్ట్ర సారస్వత కోశ్" మొదటి రెండు భాగాలు, శ్రీ ప్రభు దేశాయ్ సంపాదకత్వంలో వెలువడ్డ "దేవీస్ కోశ్" మొదటి భాగాన్ని రాష్ట్రపతి విడుదల చేశారు.

ఈ గ్రంథాలలో మహారాష్ట్రకు సంబంధించిన అన్ని విషయాలు ప్రచురింపబడ్డాయి. మహారాష్ట్రలోని పల్లెలు, నగరాలు, దేవాలయాలు ముఖ్యపట్టణాలు మున్నగు విషయాలు వివరింపబడ్డాయి.

ఈ కార్యక్రమం తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠంలో జరిగింది.

# కొత్త పాల్వంచవద్ద లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహ ప్రతిష్ఠాపన

కొత్తగూడెం, ఆగస్టు 24

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంనాడు కొత్త పాల్వంచవద్ద కీ॥ శే॥ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహాన్ని సింగరేణి కాలరీస్ డివిజనల్ పర్సనల్ మేనేజర్ శ్రీ ఎస్. సోమరాజు ఆవిష్కరించారు.

ఈ విగ్రహాన్ని యూత్ కాంగ్రెస్‌వారు విరాళాలు సేకరించి నిర్మించారు. అంతకు ముందు పంచాయితీ అధ్యక్షులు శ్రీ విశ్వనాథం, జాతీయ పతాకాన్ని ఎగరేశారు. కీ॥శే॥ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జీవిత విశేషాలను గురించి, ఆయన ప్రధానిగా ఉన్న 18 నెలలలోనూ సాధించిన విజయాలను గూర్చి శ్రీ సోమరాజు ప్రసంగించారు.

యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీయుతులు నారాయణరావు, డి. గురవయ్య, వెంకటేశ్వరరావు తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు. (వి.వి.)

# నాగపూర్‌లో జర్నలిస్టుల ప్రదర్శన

నాగపూర్, ఆగస్టు 24

భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘ ప్రతినిధులు 50 మంది నిన్న వార్షిక సమావేశం ముగిశాక సాయంత్రం హితవాద పత్రికా కార్యాలయాల ముందు ప్రదర్శన జరిపారు.

హితవాద పత్రికకు నాగపూర్‌లోని నివాస సంపాదకుడుగా ఉండే శ్రీ ఎస్. రాజన్‌ను తిరిగి పనిలోకి తీసుకోవలసిందని వారు నినాదాలు చేశారు.

ఆయనను ఇటీవల ఆ పని నుండి మేనేజ్‌మెంటు తొలగించింది.

# 'అమెరికా చర్యలకు ప్రతిక్రియ తప్పదు'

## అమెరికా పాలకులకు 'టాస్' హెచ్చరిక

మాస్కో, ఆగస్టు 23

"వియత్నాం యుద్ధాన్ని ఉధృతం చేస్తున్న చర్యలకు ప్రతిక్రియగా సోవియట్ యూనియన్ సరికొత్త చర్యలు తీసుకోవలసి వస్తుంది" అని సోవియట్ వార్తా సంస్థ టాస్ నేడు అమెరికన్ పాలకుల్ని మరోసారి తీవ్రంగా హెచ్చరించింది.

వియత్నాం యుద్ధాన్ని ఉధృతం చేసే అమెరికా ప్రతిచర్యకూ ఎదురుచర్య తప్పదు అని టాస్ తెలియజేసింది. హనోయ్ లోనూ, ఉత్తర వియత్నాంలోనూ, హెచ్చు జనసాంద్రత వుండే ప్రదేశాల మీద కేంద్రీకరించి అమెరికా విమానదాడులు జరుపుతున్నది. అని టాస్ నిరసించింది.

### 'దూరదృష్టి లేమి'

దూరదృష్టి లేకుండా అమెరికా జరుపుతున్న చర్యల ఫలితంగా అంతర్జాతీయ పరిస్థితి మరింతగా విషమిస్తూ వుంది. అత్యంత భయానకమైన స్థితికి లాగుతున్నది అని టాస్ విమర్శించింది.

అమెరికా చెప్పుచేతల్లో సైగాన్ పాలకులు జరిపించబోతున్న ఎన్నికలపట్ల టూటకమనీ, అది ప్రజలు రోసిన తమసైనిక నియంతృత్వానికి మేలిముసుగు వేసుకొనే వివల యత్నం మాత్రమే అనికూడా టాస్ తెలియజేసింది.

# కేరళ ఆహార సమస్యకు కేంద్రమే కారణం

## మంత్రుల ప్రసంగం

కాననూర్, ఆగస్టు 24

కేరళలో ఆహార క్లిష్టపరిస్థితికి కేంద్రమూ, కేరళలోని కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా కారకులని కేరళ మంత్రులిద్దరు ఇక్కడ జరిగిన ఒక గొప్ప బహిరంగసభలో అన్నారు.

కేంద్రమేగాని కేరళపట్ల వ్యతిరేకంగా ప్రవర్తించకుండే ఈ క్లిష్ట పరిణామం ఏర్పడేదికాదు అని వారన్నారు.

ఇరిగేషన్‌మంత్రి శ్రీ కుయాప్ (ఎస్. ఎస్. పి.) మాట్లాడుతూ ఈ క్లిష్టపరిస్థితిని తట్టుకోవటానికి రాష్ట్రం చెయ్యగలిగినంత మేరకు ప్రయత్నించింది. ఈ పరిస్థితిని అదుపులో పెట్టటానికి రాష్ట్రం తగిన చర్యలు తీసికోలేదని మీరు నిరూపిస్తే ఆ నిందను మేము భరిస్తాంకాని, జరిగింది దానికి పూర్తి విరుద్ధం. అని అన్నారు.

రాష్ట్రానికి సక్రమంగా బియ్యం సప్లయి చేసే ఏర్పాటు కేంద్రం చెయ్యనిదే ఈ క్లిష్ట పరిస్థితి పరిష్కరించబడదు. అని హరిజన సంక్షేమ మంత్రి శ్రీ కృష్ణన్ (మార్క్సిస్టు) అన్నారు.

"కేరళ కాంగ్రెసువారు సరియైన ప్రతిపక్షంగా ప్రవర్తించలేదు. ఆహార సమస్య పరిష్కారానికి వారు ఒక్క సలహా కూడా ఇవ్వలేదు" అని శ్రీ కుయాప్ అన్నారు. ప్రజల ఇష్టాన్ని వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రవర్తించదు. ఆహారక్లిష్టతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ప్రజలంటే, ప్రభుత్వాన్ని గద్దె దిగమంటే, అధికారాన్ని వదులుకోవటానికి మేమెప్పుడూ సంసిద్ధులమని మంత్రి అన్నారు.

# మధురైకు ప్రధాని రాక

మధురై, ఆగస్టు 24

మద్రాసు నుండి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 12.55 నిమిషాలకు నేడు మధురై చేరుకున్నారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఆమెకు స్వాగతం చెప్పారు.

# బ్రిటన్‌లోని చైనా దౌత్య అధికారులపై ఆంక్షలు

లండన్, ఆగస్టు 23

తమ దేశంలోని చైనా దౌత్య అధికారులెవరూ అనుమతి లేనిదే దేశం విడచి వెళ్ళేవీలులేదని, బ్రిటిష్ ప్రభుత్వం నేడు ఆంక్ష విధించింది.

ఈ ఉత్తర్వు బుధవారం నేటి రాత్రి బ్రిటిష్ గాజెట్ సంచికలో చేరినట్లు ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

పెకింగ్‌లో నిన్న తమ దౌత్య కార్యాలయంపై చైనావారు జరిపిన దౌష్ట్యానికి ప్రతిక్రియగా బ్రిటిష్ ప్రభుత్వం నేడీ చర్య తీసుకున్నది.

లండన్‌లోని చైనా రాయబార కార్యాలయ ఉద్యోగులపై బ్రిటిష్ ప్రభుత్వం మరికొన్ని ఆంక్షలువిధించింది. వారి కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేసింది.

రాణి ఆమోదముద్ర పొందిన ప్రభుత్వ ఉత్తర్వు ఫలితంగా శత్రువులుగా పరిగణించదగిన అన్య దేశాల వారిమీద కొన్ని ఆంక్షలు విధించటానికి అవకాశం లభించుతుంది అని మంత్రి గోర్డన్ వాకర్ పత్రికల వారితో చెప్పారు.

# పెకింగ్‌నుండి త్వరలో బ్రిటిష్ కుటుంబాల తరలింపు

బెల్గ్రేడ్, ఆగస్టు 23

తమ పౌరులపై చైనాలో జరుగుతున్న అత్యాచారాల దృష్ట్యా, పెకింగ్‌లోని తన దౌత్య కార్యాలయోద్యోగుల కుటుంబాలను స్వదేశానికి తరలించేందుకు బ్రిటన్ సన్నాహాలు చేస్తున్నది అని యుగోస్లావియా అధికార వార్తాసంస్థ 'టాంజుగ్' నేడు ప్రకటించింది.

బ్రిటిష్ దౌత్యకార్యాలయంపై తాజాగా జరిగిన అత్యాచారాల విషయమే యావత్తు పెకింగ్‌లోని వివిధ దౌత్యవర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా వుంది. కొన్ని దేశాల దౌత్యకార్యాలయాలవారు పెకింగ్‌లోని తమ కార్యాలయాలను తాత్కాలికంగా మూసి వేయడం మంచిదని యోచిస్తున్నారు అని టాంజుగ్ విలేకరి తెలియజేశారు.

### అత్యాచారం

బ్రిటిష్ రాయబార కార్యాలయంపై జరిగిన దాడిలో ఆ దేశపు దౌత్య వ్యవహారకర్త హొనాల్డ్ హాబ్సన్ తీవ్రంగా గాయపడ్డారు. ఆగస్టు 23 నుండి బ్రిటిష్ ఉద్యోగులను కూడా చైనా ప్రదర్శకులు తీవ్రంగా కొట్టారు. మహిళలను సైతంవారు విడిచి పెట్టలేదు.

# పెకింగ్‌లోని బ్రిటిష్ కార్యాలయం ముందు చైనీయుల ప్రదర్శన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 23

చైనా అధికారులు బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కరించినందుకు నిరసనగా 10 వేల మంది చైనీయులు నిన్న రాత్రి పెకింగ్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

[illegible]

# మునిసిపల్ ఎన్నికలు

## గుడివాడ

విజయవాడ, ఆగస్టు 23

ఎన్నికలు పోటీకు ప్రతిపాదన ఆగస్టు 21 వ తేదీ. నామినేషన్‌ల దాఖలుకు గడువు ఆగస్టు 30 వ తేదీ నుండి సెప్టెంబరు 1 వ తేదీ వరకు. నామినేషన్‌ల పరిశీలన 2 వ తేదీ. ఉపసంహరణ 4 వ తేదీ. 3 గం॥లోపు నామినేషన్‌ల ప్రకటన 6 వతేదీ పోలింగ్. 24 వ తేదీ ఓట్ల లెక్కింపు 25 వ తేదీ జరుగును.

## పెద్దాపురం

పెద్దాపురం మునిసిపాలిటీకి జరిగే ఎన్నికలకు ఈ దిగువ తేదీలలో నామినేషన్లు వేయవచ్చునని మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు ప్రకటించినారు. ఆగస్టు 30, 31 తేదీలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 1.9.67 న మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంకాలం 4 వరకు నామినేషన్ల పరిశీలన 2.9.67 న ఉపసంహరణ 24.9.67 న ఎన్నికలు, ఓట్ల లెక్కింపు 25.9.67 న జరుగును.

# విజయవాడ రోడ్ల ఫలితంగా ప్రజల ఇక్కట్లు

## స్పెషల్ ఆఫీసరు వద్దకు గృహ యజమానుల సంఘ రాయబారం

విజయవాడ 2

విజయవాడ సూర్యారావుపేట గృహ యజమానుల సంఘ అధ్యక్షులు డాక్టరు కంభంపాటి సత్యనారాయణ నాయకత్వమున శ్రీ వేమూరి రామమూర్తి, శ్రీ యం. వి. కృష్ణారావుగారు, శ్రీ సింగరాజు కృష్ణమూర్తి వి. పూర్ణచంద్రరావు ఈ నెల 22న విజయవాడ పురపాలక సంఘ స్పెషల్ ఆఫీసరును కలుసుకొని సూర్యారావుపేట శివరామపురం ఏరియాలలో డ్రైనేజిని గురించి అధ్వాన్న స్థితిలో వున్నట్టు బాధలనుగురించి రాకపోకలకు వీలులేని రోడ్లను గురించి సంప్రదించినారు. డ్రైనేజి లేని వీధులలో కూడా తగిన డ్రైనేజి పైపులను వేస్తేగాని గృహయజమానులు డ్రైనేజి కనెక్షనులను ఎక్కువ మంది తీసుకొనుటకు వీలుపడదని చెప్పారు. మునిసిపల్ మినియన్స్ స్థాపును కనీసము సంవత్సరముకొకపర్యాయమైనను, ఒక వార్డు నుండి మరియొక వార్డుకుమార్చుట మూలముగా ఆ వీధులలోని పారిశుద్ధ్యము యిప్పటికన్న మెరుగుపడగలదని ఆ వీధులలోని పెద్దలనుండి మీటియల్సు పని సక్రమంగా నిర్వహించినట్లు సంతకములు సమోను చేయవలసినదని కోరారు.

స్పెషల్ ఆఫీసరు జూలై 24 న చేసిన ప్రకటనలో పురపాలక సంఘ ఆదాయ విషయములో ఇంటి పన్నులు ఇప్పుడున్న పన్నుల విధానాన్ని 30 శాతము వరకు పెంచుకొనుటకు అధికారము యివ్వవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతూ వ్రాసిన లేఖ విషయము గృహ యజమానులను కలవర పెట్టినదనీ, గత 5.6 సంవత్సరములనుండి పట్టణాభివృద్ధి విషయమై పురపాలక సంఘమువారు ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమములను జరిపియుండలేదనీ, పురపాలక సంఘ ఆదాయము ఇంటిపన్నులు ఎక్కువచేసి పెంచుటకంటె వృత్తిపన్ను అందరివద్దనుండి సక్రమంగాను, వ్యాపార కేంద్రములలోని అద్దెల దామాషాప్రకారము ఇండ్లపన్నులు నిర్ణయించుటలోను, విజయవాడ పట్టణములోని ఖాళీ నివేశన స్థలముల విలువ సక్రమ పద్ధతిలో కట్టి ఆ ప్రకారము పన్నువిధించి పన్నులను సక్రమంగా వసూలు చేయుటలోను యాత్రికులమీద కూడా పన్ను వసూలు చేయుట వలన విజయవాడ పట్టణములో తిరుగు బస్సులు, లారీలు, చిన్నకారువలన రోడ్లు బాగా దెబ్బతిన్నందున వాటిమీదకూడా పన్ను వసూలు చేయవలసినదిగాను, అక్రమంగా మెట్లు, వరండాలమీద పన్నులు విధించి సక్రమంగా వసూలు చేయుట వలనన్నూ, పురపాలక ఆదాయము పెరుగగలదు మార్కెట్టువలననూ, సరియైన పద్ధతిలో [illegible] ఇప్పటికంటె మూడురెట్లు పెరుగుటకు అవకాశము కలదని తెలియజేశారు.

పై విషయములన్నియు సావకాశముగా విని, సూర్యారావుపేట రోడ్లు, డ్రైనేజి విషయములో వెంటనే తగు శ్రద్ధ తీసుకుంటున్నాము అనీ, [illegible] బస్సులు, లారీలు, కార్ల వలన పన్నులు రాష్ట్ర ప్రభుత్వ పాలసీ ననుసరించి వున్నదనీ, వాటిగూర్చి నేనేమి చేయుటకు వీలులేదనీ, తక్కిన మీరు చెప్పిన అన్ని విషయములను తనిఖీచేసి తీసుకొని పన్నులు విధించి, గృహయజమానులకు పన్నుల భారము తగ్గించుటకు ప్రయత్నించెదనని చెప్పారు.

# ఏలూరు సహకార భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు

ఏలూరు, ఆగస్టు 21

ఏలూరు సహకారభూమి తనఖాబ్యాంకు ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసరు శ్రీ యం. [illegible] రావు ఆధ్వర్యాన జరిగినాయి. బ్యాంకు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనవారు శ్రీ [illegible] ఉంగుటూరి [illegible], వెంకటేశ్వరరావు, [illegible], కొమ్మారెడ్డి వెంకటరత్నం వగైరా. [illegible]

ఆ తదుపరి జరిగిన పాలకవర్గ సభ్యుల మీటింగులో శ్రీ [illegible] అధ్యక్షులుగా, శ్రీ [illegible] ఉపాధ్యక్షులుగా, శ్రీ [illegible] రావు కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

మునిసిపల్ ఎన్నికలు

# పార్టీ అభ్యర్థులకు సూచనలు

హైదరాబాదు, ఆగస్టు 24

త్వరలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో వివిధ మునిసిపాలిటీలలో మన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఈ క్రింది విషయాలను గమనించాలని ప్రదేశ్ కార్యాలయం తెలియజేస్తోంది.

పార్టీ ఎన్నికల చిహ్నమైన కంకి కొడవలి గుర్తుకు, మన పార్టీ తరఫున ఆయా పురపాలక సంఘాలలో పోటీ చేసే అభ్యర్థుల లిస్టులను రిటర్నింగ్ అధికార్లకు అందజేయటానికి, జిల్లాకు ఒకరిని పార్టీ నియమించింది. శ్రీ వి.వి. కృష్ణారావు, హైదరాబాద్‌లోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుకు వ్రాశారు.

జిల్లాలో ఉన్న అన్ని పురపాలక సంఘాలకు మన పార్టీ అభ్యర్థుల లిస్టు అందజేసే అధికారం ఇవ్వబడిన వారే పంపవచ్చును. అందువల్ల ఎన్నికల గుర్తు కేటాయింపుకు పార్టీ కార్యాలయానికి ప్రతి అభ్యర్థి దరఖాస్తు చేయనవసరం లేదు.

అయితే గుర్తు కేటాయింపులో ఏదైనా ఇబ్బంది ఏర్పడినా, ఏ రిటర్నింగు అధికారులైనా మన అభ్యర్థులకు చిహ్నం కేటాయింపును నిరాకరించినా ఆ విషయాన్ని ప్రదేశ్ కార్యాలయానికి, హైదరాబాదులోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుకు వెంటనే తెలియజేయాలి.

| జిల్లా పేరు | | నియమించబడ్డ వారి పేరు |
|---|---|---|
| తూర్పు గోదావరి | .... | శ్రీ అల్లూరి వెంకట్రామరాజు |
| పశ్చిమ గోదావరి | .... | ఎం.వి యస్. కపర్ధి |
| కృష్ణా | .... | ఎన్.ఆర్. దాసరి |
| గుంటూరు | .... | వేములపల్లి శ్రీకృష్ణ |
| విశాఖపట్నం | ... | వై. విజయకుమార్ |
| శ్రీకాకుళం | .... | ఎం. అప్పానాయుడు |
| వరంగల్ | .... | తీగల సత్యనారాయణరావు (ఎం.ఎల్.ఎ. |
| మెదక్ | .... | ఎ. గురవారెడ్డి |
| నిజామాబాద్ | .... | వేమూరి బాలయ్య |
| కరీంనగర్ | .... | డాక్టర్ సి.హెచ్. వెంకటరావు |
| అదిలాబాద్ | .... | కస్తాల రామకిస్టు (ఎం.ఎల్.ఎ.) |
| మహబూబ్ నగర్ | .... | కె. లక్ష్మణాచారి |
| నల్గొండ | .... | ఎ. రామచంద్రారెడ్డి |
| ఖమ్మం | .... | ఎస్. రామనాథం |
| అనంతపూర్ | .... | వి కె. ఆదినారాయణరెడ్డి |
| కడప | .... | ఎన్. శివరామిరెడ్డి |
| చిత్తూరు | .... | కె. కృష్ణారెడ్డి |
| నెల్లూరు | .... | పి. రామకోటయ్య |
| కర్నూలు | .... | పూల సుబ్బయ్య (ఎం ఎల్.ఎ.) |

విజయవాడలో

# కేంద్ర ఉద్యోగుల సమన్వయ కమిటీ ఏర్పాటు

## సెప్టెంబరు 11 సమ్మెకు సన్నాహం

[ విశాలాంధ్ర విలేకరి ]

విజయవాడ, ఆగస్టు 24

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గజేంద్రగాడ్కర్ సిఫారసుల ప్రకారం కరువుభత్యం చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా, ధరల పెరుగుదలకు పూర్తి పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 11న లాంఛన పూర్వక సమ్మె జరపాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య యిచ్చిన పిలుపు ననుసరించి విజయవాడలో సమ్మె సన్నాహాలు ప్రారంభమయ్యాయి. సమ్మె సన్నాహం చురుకుగా సాగించడానికి ఇటీవల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

గత రెండురోజులక్రితం తంతి-తపాలా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, దక్షిణ, మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు, దక్షిణ మధ్యరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధుల సమావేశమై సమ్మె సన్నాహాలను గురించి చర్చించి సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు.

సమన్వయ కమిటీ అధ్యక్షులుగా శ్రీ వి. శ్రీరామమూర్తి (తంతి తపాలా సంఘం), కన్వీనరుగా శ్రీ సి హెచ్. శ్రీహరిరావులను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో 20 మంది సభ్యులున్నారు.

ఈ సమ్మె సన్నాహాలలో పాల్గొనటానికి వారి విధాన సాన ఉద్యోగులు కూడా తమ సంసిద్ధతను తెలిపారని సమన్వయ కమిటీ ప్రతినిధి తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఇప్పటికే శాఖాపరంగా కార్యకర్తల సమావేశాలు జరిపి సమ్మె జరపాల్సిన ఆవశ్యకతను కార్మికులలో ప్రచారం చేయాల్సిన తీరును వివరించారు.

నిన్న సాయంత్రం మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో తిరిగి మరొక సమావేశం జరిగింది. ఆ సమయంలో వివిధ విభాగాలలో పని చేసే కార్యకర్తలు శ్రీయుతులు ఆర్. ప్రసాదరావు, నాగిరెడ్డి, విజయ రామారావు, వడ్డేపల్లి గోపాలరావు, పి. టి. ఎ. గుప్త, శ్యామరావు సి హెచ్. శివరామకృష్ణయ్యలు సమ్మె పట్ల కార్మికులు అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నారని చెప్పారు.

పనిలేని సమయాల్లో కార్యకర్తలు సమ్మె ప్రాముఖ్యాన్ని గురించి కార్మికులలో ప్రచారం సాగిస్తూ ఉండాలని. ప్రత్యేకాంశాలలో గ్రూపు సమావేశాలద్వారా ప్రచారం సాగించాలని ప్రతిఒక్క కార్మికుని వద్దకువెళ్ళి సమ్మెకు సిద్ధం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు.

విజయవాడలో 8 వేల మంది రైల్వే కార్మికులు పని చేస్తున్నారు.

విజయవాడ డివిజన్‌కు చెందిన గుంటూరు, రాజమండ్రి, ఏలూరు, గుడివాడ, కొవ్వూరు, నర్సాపురం, తెనాలి, ఒంగోలు, చిలకలూరిపేట ప్రాంతాలలో కూడా సమ్మె సన్నాహాలు ప్రారంభమయినట్లు యూనియన్ ప్రతినిధులు వివరించారు.

కుమారి రాణి కెనిడీ [illegible] లో పడిపోయి [illegible] బిట్టు ఓడించింది.

# రేపు పనివారి సమాఖ్య నిర్ణయం

## సెప్టెంబర్ 11 సమ్మెలో పాల్గొనేందుకు

విశాఖపట్నం, ఆగస్టు 24

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వానవున్న పోర్టు, డాక్ అండ్ వాటర్ ఫ్రంట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గం ఈ నెల 26 వ తేదీన ఢిల్లీలో సమావేశమై గజేంద్రగాడ్కర్ కమిషన్ సిఫారసులవల్ల కేంద్రప్రభుత్వోద్యోగులకు వారితోపాటు పోర్టు అండ్ డాక్ కార్మికులకు రావాల్సిన రెండు వాయిదాల అదనపు కరువుభత్యాన్ని (ఒకటి ఫిబ్రవరి 67 నుండి, మరొకటి జూన్ 67 నుండి) సాధించుటకోసం సెప్టెంబర్ 11 నజరపాలని తలపెట్టిన దేశవ్యాపిత 1 రోజు నిరసన సమ్మెలో పాల్గొనవలసిందిగా, అందు నిమిత్తం 14 రోజుల ముందుగా సమ్మె నోటీసులు యివ్వాల్సిందిగా దేశంలోని తన అనుబంధ సంఘాలన్నిటికీ పిలుపివ్వాలని తీర్మానించింది.

అందులో యింకా యిలా వుంది.

ఉద్యోగులకు రావాల్సిన అదనపు కరువు భత్యాన్ని యివ్వ నిరాకరిస్తున్న. కరువుభత్యాన్ని పెరగనీకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తున్న కేంద్రప్రభుత్వ విధానాన్ని ప్రతిఘటిస్తూ పోర్టు అండ్ డాక్ పనివారు ఆందోళన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కరువు భత్యం రేటు పోర్టు అండ్ డాక్ కార్మికులకు కూడా వర్తిస్తాయి గనుక, అదనపు కరువు భత్యం నిరాకరించే ప్రయత్నం పోర్టు అండ్ డాక్ పనివారికి కూడా తీవ్ర సమస్య అయింది.

కీలకమైన కరువుభత్యం సమస్యమీద కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, పోర్టు అండ్ డాక్ కార్మికులు ఐక్యపోరాటాలు సల్పవలసి ఉంది. కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త సంఘాలు ప్రకటించిన సెప్టెంబర్ 11 న 1 రోజు దేశవ్యాపిత నిరసన సమ్మెలో చేరవలసిందని పోర్టు అండ్ డాక్ వాటర్ ఫ్రంట్ వర్కర్స్ ఫెడరేషన్ అఖిల భారత పోర్టు అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్‌కు విజ్ఞప్తి చేసింది. (వి.వి.)

# 5 వేల కార్మికుల కడుపుగొట్టడానికి సింగరేణికాలరీస్‌లో యత్నం

## మానేజిమెంటు దుష్ట చర్యకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణకు కార్మికసంఘం నిర్ణయం

### ఆగస్టు 15 నుండి వేతనసంఘ సిఫారసులు అమలు జరపాలని డిమాండ్

కొత్తగూడెం, ఆగస్టు 21

సింగరేణి కాలరీస్ యాజమాన్యం వారం రోజుల పనిని 5 రోజులకు తగ్గించాలని లేక కొన్ని పిట్లను మూసివేసి 5 వేల మంది కార్మికులను పనులనుండి తొలగించాలనే దుష్ట యత్నం చేస్తున్నది

వేతన సంఘం నిర్ణయాలను తక్షణం అమలు పరచాలని, పని రోజుల తగ్గింపు పిట్లమూత బెదిరింపులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కౌన్సిల్ నిశ్చయించింది.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కౌన్సిల్ ఆగస్టు 10, 11 తేదీలలో కొత్తగూడెంలో సమావేశమయింది. వేతన సంఘం సిఫారసులను ఆగస్టు 15 నుండే అమలు పరచాలని ప్రభుత్వానికి కంపెనీకి తీవ్రమైన హెచ్చరిక చేసింది. వారంలో 5 రోజుల పని ఇవ్వడాన్ని వేగన్లు తక్కువగా సరఫరా అవుతున్నాయన్న పేరుతో కొన్ని పిట్లు మూసివేయడాన్ని ఉపసంహరించుకోవాలని కోరింది. యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వేతన సంఘం సిఫారసులను తక్షణం అమలు జరిపేటట్లు చేసేందుకు దేశ వ్యాప్తంగా కార్యాచరణకు దిగే విషయాన్ని నిశ్చయించేందుకు ఆగస్టు 14 వ తేదీన దేశంలోని బొగ్గు పరిశ్రమకు చెందిన అన్ని యూనియన్‌ల, అనుబంధ సంస్థల ప్రతినిధులు సమావేశమయ్యారు.

### నూలురంగుల ధరలు తగ్గించాలి.

#### సిరిసిల్ల చేనేత సభ తీర్మానం

సిరిసిల్ల, ఆగస్టు 21

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా చేనేత సభ సిరిసిల్లలో చేనేత సంఘ కార్యదర్శి శ్రీ వంగరి నర్సయ్య అధ్యక్షతన జరిగినది. 500 మంది ప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

చేనేత (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర) ప్రభుత్వ సలహాదారు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఉపన్యసించారు. తాలూకా చేనేత సంఘ కన్వీనర్ శ్రీ ఆదేప్పు పెంటయ్య మాట్లాడుతూ తాలూకాలోని చేనేత ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలియజేశారు.

నూలు, రంగుల ధరలు తగ్గించి చేనేత ప్రజలకు సహకార సోసైటీల ద్వారా అందించాలి, సహకార సంఘాలకు ఇవ్వాల్సిన రిబేటును పూర్తిగా చెల్లించాలి, రిబేటును పునరుద్ధరించాలి. చౌకడిపోల ద్వారా చేనేత ప్రజలకు ధాన్యం సరఫరా చేయాలి. అని ఈ సభ తీర్మానించినది.

వంగరి నరసయ్య అధ్యక్షులుగా ఆదేప్పు పెంటయ్య కార్యదర్శిగా 11 మందితో తాలూకా చేనేత కార్యాచరణ కమిటీని ఎన్నుకున్నారు.

### జనగాము రైతుపై హత్యా ప్రయత్నం

#### పోలీసుల ఉదాసీనత

జనగాం, ఆగస్టు 21

వరంగల్ జిల్లా జనగాము తాలూకా గంగాపురం గ్రామ వ్యవసాయదారు శ్రీ కట్టెల వీరారెడ్డి 19-7-67 తేదీన సాయంత్రం 5.8 గంటల సమయాన తన వ్యవసాయ భూమి వద్ద ఉన్న సందర్భంలో గ్రామ మాజీ ...

పేట ఎస్. ఐ. పై నేరస్తులను వారి దగ్గర ఉంచుకొని ... హీన పర్చాలని ప్రయత్నం చేస్తున్నట్టు ... పోలీసు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకరావడమైనా ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే నేరస్తులను అరెస్టు చేసి విచారణకు పూనుకోవాలి. లేనిచో రైతులకు ప్రజలకు భయం, అశాంతి కలుగుతుంది.

# 118 బస్తాల గోధుమ పుచ్చిపోయిన తీరు

## గిద్దలూరు సమితి అధికారుల నిర్లక్ష్య ధోరణి ఫలితం

గిద్దలూరు, ఆగస్టు 22

కర్నూలుజిల్లా గిద్దలూరు పంచాయతీ సమితి అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా 118 బస్తాల గోధుమలు వృధాగా పుచ్చి పురుగులు పట్టిపోయిన ఉదంతం ఇక్కడ వెల్లడైంది

పంచాయతీ సమితి ద్వారా ... పౌష్టికాహారం కోసం వచ్చిన గోధుమలను సత్వరమే పంపకం చేయాలని పంచాయతీ సమితి సభ్యులు తీర్మానించినప్పటికీ, సమితి అధికార్లు ఈ తీర్మానాలను పాటించక పంపకం చేయకుండా వాటిని మురగబెట్టి పనికిరాకుండా చేశారు.

... దాకా బస్తాలు ... ఇంకా పంపకం చేయలేదో అధికార్లు వివరించాలని ...

... 4000 లు హైదరాబాద్ నుండి వస్తాయి ... రెండు నెలల నుండి జీతాలు ఇవ్వలేదని చెప్పారు.

ఆవరణలో 113 బస్తాల పాలపొడి 113 బస్తాలు గోధుమలు వచ్చినవని, ... ఈ నెలలో పురుగులు పడుతున్నవని సభ్యులు చెప్పిన మాట వాస్తవం ...

... 113 బస్తాల పాలపొడి పంపకం చేయవచ్చునని త్వరలో జిల్లా కలెక్టరువారి ద్వారా ఉత్తర్వు వస్తుందని చెప్పారని అన్నారు.

ఈ సమితిలో అభివృద్ధి పనులు ఏమీ జరగడంలేదని, తగిన సమయం లేక ఇంకా కృషి చేసి కొంతమేరకైనా పనులు జరిగేటట్లు చూడాలని సభ్యులు సూచించారు.

### టీచర్లకు జీతాలు ముట్టనిస్థితి

సమితి సిబ్బంది బి. డి. ఓ. మధ్య విభేద మేర్పడిన ఫలితంగా ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో ముట్టడంలేదని, ... తల్లి జిల్లా పరిషత్తుకు పంపడానికి ఈ సమితిలో సంవత్సరాలు పడుతున్నవని, గ్రామీణ ఆస్పత్రులకు 1966 సంవత్సరానికి ఇండెంట్ పెట్టని తెలియక పోవడమేగాక, డాక్టర్లకు 2 నెలలనుండి జీతాలు ఇవ్వని దుస్థితిపై సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

దీనికి బి. డి. ఓ. సమాధానం చెప్పుతూ ప్రస్తుతం నిధులు ఉన్నప్పటికీ చెక్కు బుక్కులు లేవని ఆఫీసులో తనకు చెప్పనందున ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడంలో రెండునెలలు ఆలస్యం జరిగిందని అన్నారు. తురిమెళ్ళ, ఆకివీడు, రాజుపాలెం, కొమరవోలు, గ్రామములలో వుండే గ్రామీణ ఆస్పత్రులకు 1966 సంవత్సరమునకు కేటా ...

వైద్య విద్యార్థులకు ... చేయలేదని, ఈనెలలో మాత్రం నష్టము చేయకల్గుతారని బి.డి.ఓ. వివరించారు.

పై విషయాలను బట్టి చూసినప్పటికి బి.డి.ఓ. కూ సిబ్బందికి మధ్య ఐక్యత లేదని స్పష్టంగా కనబడుతున్నది.

... జిల్లా పరిషత్ సెక్రటరీ ... రెండు మాసాలలో గిద్దలూరు రెండుమార్లు వచ్చి అన్నివర్గాలవారిని విచారించి వెళ్ళారు. కాని తప్పున్నవారిపైన కఠినచర్యలు తీసుకోనడం కాని, ... బి.డి.ఓ.కూ సిబ్బందికి మధ్య ఐక్యత సాధించడం కాని చేయలేకపోయారు. ఇందువల్ల అనేక ఇంది కమిషన్లకు గురికావలని వచ్చింది. ఇప్పటికైనా కర్నూలుజిల్లా కలెక్టరు సమితి పని యూలు సరిదిద్దడానికి ప్రయత్నించాలని సమితి సభ్యులు అభిప్రాయపడుతున్నారు. (వి. వి.)

### హైవేస్ కార్మికుల కోర్కెలకు ప్రభుత్వ ఆమోదం

#### సమ్మె వాయిదాకు నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 23

హైవేస్ కార్మికుల కోర్కెల విషయంలో పి. డబ్ల్యు. డి. మంత్రి, హైవేస్ అధికార్లు, ఆంధ్రప్రదేశ్ హైవేస్ యూనియన్ కార్యకర్తల మధ్య నిన్న సంయుక్త సమావేశం జరిగింది. ...

కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెల పరిష్కారంకోసం యూనియన్ సమ్మె నోటీసు జారీ చేసిన విషయం ... తెలిసినదే. ప్రస్తుతం జరిగిన సంయుక్త సమావేశం దృష్ట్యా సమ్మెను వాయిదా వెయ్యాలని నిర్ణయించింది.

### గుంతకల్ జోన్ వర్కర్సు యూనియన్ మహాసభ

గుంతకల్, ఆగస్టు 21

గుంతకల్ డివిజను వర్కర్స్ యూనియన్ ... మహాసభ ... అధ్యక్షతన ఆగస్టు 15న తేదీన జరిగింది. సభను ఉదయం 7.30 గంటలకు ... ఆరంభించారు. ...

తరువాత ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమయింది. ప్రతినిధుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె. పి. ... నివేదికను సమర్పించారు. దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కామ్రేడ్ కె యస్. నరసింహం. కామ్రేడ్ ... ఈ క్రిందివారిని నూతనసంవత్సరపు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

ప్రెసిడెంట్ : వి. కె. ఆదినారాయణరెడ్డి. వైస్ ప్రెసిడెంట్ : జి. వీరణ్ణ ... ప్రధాన కార్యదర్శి : బి. టి. పక్కీరప్ప. సహాయకార్యదర్శి: యస్. రామయ్య, ఇ. ఆయరాములు. కోశాధికారి: యం. నారాయణస్వామి, యం. కృష్ణారెడ్డి. కమిటీ సభ్యులు : వి. వి. నరసింహులు, మంగారెడ్డి, కృష్ణ, వల్లా వెంకటయ్య, కొండయ్య, ఆర్. యస్ కొండలరాయుడు, జె తిక్కన్న, గంగిరెడ్డి, బి. లక్ష్మణస్వామి, సిరి సుబ్బయ్య.

కామ్రేడ్ జి. వీరన్న వందన సమర్పణతో సభ ముగిసింది. (వి వి)

### తాలూకా సమితుల సమావేశాలకు పిలుపు

#### నల్లగొండజిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శివర్గంచే

హైదరాబాదు, ఆగస్టు 22

నల్లగొండజిల్లాలోని వివిధ తాలూకా సమితుల అత్యవసర సమావేశాలను క్రింద తెలిపిన తేదీలలో జరపాలని ఆయా తాలూకా కార్యదర్శులకు నల్లగొండజిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శివర్గ సమావేశం ఆదేశించింది.

ఆగస్టు 31 న దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం, సెప్టెంబరు 3న ... పేట తాలూకా సమితి, మిర్యాలగూడెం తాలూకా సమితి, నల్లగొండ తాలూకా సమితి సమావేశాలు జరపాలి. సెప్టెంబరు 4న భువనగిరి సూర్యాపేట, హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు సమితుల సమావేశాలు జరపాలి.

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆయా తాలూకా సమితి సమావేశాలకు హాజరవుతారు. రాష్ట్ర జిల్లా పార్టీలు యిచ్చిన పిలుపు దృష్టిలో వుంచుకుని పై సమావేశాలలో కార్యక్రమం రూపొందించుకోవాలి.

### తుంగభద్ర ఇండస్ట్రీస్‌కార్మికుల వేతన నిరాకరణ సమ్మె

#### కరువుభత్యం కోత పెట్టిన మేనేజిమెంటు చర్యకు నిరసన

కర్నూలు, ఆగస్టు 23

కర్నూలులోని తుంగభద్ర ఇండస్ట్రీస్ ... కరువుభత్యం కోత పెట్టినందుకు నిరసనగా జీతాలు నిరాకరించడంతో పాటు పనినిలుపుదల సమ్మె వచ్చేటట్లు ఆందోళన ద్వారా ఈ సమ్మె ...

... తమ వేతనాలు తీసుకునేందుకు తిరస్కరించారు.

గత ఆరు మాసాల్లో ధరలు పెరిగినప్పుడు డి. ఎ. పెంచలేదు. ఇప్పుడు ధరలు తగ్గనూ లేదు. అయినా యాజమాన్యం ఆకస్మికంగా అక్రమంగా రు. 7 లు కోత పెట్టింది.

ప్రభుత్వం కదలలేదు. వనస్పతి ధరలు తగినందున ఏదో ఒక సాకుతో ఫ్యాక్టరీ లాకౌట్ చేయాలని యాజమాన్యం చూస్తున్నది. కార్మికులలో రోజురోజుకు తీవ్రమైన అశాంతి ప్రబలుతున్నది వారు రెచ్చిపోకుండా శాంతియుత పద్ధతుల ద్వారా తమ అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు

తమ ఆతి సమంజసమైన ఆందోళనను బలపరచవలసిందిగా ఇతర కార్మికవర్గానికి ఇండస్ట్రీస్ లేబరు యూనియన్ విజ్ఞప్తి చేసింది. తమ కోర్కెను ఆమోదింపవలసిందిగా ప్రభుత్వాన్ని కార్మికులు కోరారు.

### బండేల్ విద్యుత్ కేంద్రం మూసివేత

#### మార్కిస్టుల వినాశకర యత్నాల ఫలితంగా

కలకత్తా, ఆగస్టు 22

పశ్చిమ బెంగాల్‌లోని బండేల్ విద్యుత్ కేంద్రాన్ని నేటి రాత్రి మూసివేస్తున్నట్లు బోర్డు అధ్యక్షులు శ్రీ ... ఈ రాత్రి తెలిపారు.

మార్కిస్టుపార్టీ ఆధ్వర్యంలో కొందరు కార్మికులు విద్యుత్ కేంద్రానికి నష్టం కలగచెయ్యటానికి ప్రయత్నించటం మూలంగా ఈ చర్య తీసుకోబడింది.

బండేల్, ... విద్యుత్ కేంద్రాలలోని మార్కిస్టు ...

### ప్రతిపక్ష పార్టీల ఐక్యతావశ్యకత

#### శ్రీమతి ఈశ్వరీబాయ్ ప్రతికాగోష్ఠి

హైదరాబాద్, ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్‌పార్టీ, రాష్ట్రశాసనసభలో తగువిధంగా గుర్తింపబడిందని శాసన సభ్యురాలు, రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె ఈశ్వరీబాయి అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి విలేకర్ల ప్రతినిధులతో ప్రసంగిస్తూ రాష్ట్ర శాసనసభలో రిపబ్లికన్ పార్టీ శాసనసభ్యులు ... తెలిపారు.

### హైదరాబాద్‌లో అస్తవ్యస్థ నీటిసరఫరా

#### విజయనగర్ ప్రజల ఇక్కట్లు

హైదరాబాద్, ఆగస్టు 23

అస్తవ్యస్థ నీటిసరఫరా ఫలితంగా హైదరాబాద్‌లోని విజయనగర్ నివాసులకు చాలా యిబ్బంది యేర్పడుతున్నది.

గత మాసంగా ఉదయం 9 గంటలకే నీరు ఆపివేయబడుతున్నది. రాత్రి 8 గంటలకే నీరు కట్టేస్తున్నారు.

ఉద్యోగులు, యితర కార్మికులు నీరు యెక్కువగా నిల్వ వుంచుకొనలేక నానా యాతనలు పడుతున్నారు.

### దేశంలో పాడైపోతున్న ధాన్యం

#### దాదాపు 73 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భారతదేశంలోని మొత్తం ఆహార పదార్థాల ఉత్పత్తిలో దాదాపు 3.3 శాతం — సుమారు 73 లక్షల టన్నులు — పాడైపోతున్నాయి. ... గిడ్డంగులలోను పాడైపోయినవని నిపుణుల సంఘం తన నివేదికలో అంచనావేసింది.

### బీహార్ కరువునిధికి రాజమండ్రి బ్యాంక్ ఉద్యోగుల విరాళం

రాజమండ్రి, ఆగస్టు 21

బ్యాంక్ ఉద్యోగుల బీహార్ కరువునిధి కమిటీ యొక్క శ్రీ ... రావు అధ్యక్షతను సమావేశమై ... ద్వారా తాము వసూలు చేసిన రు 120/-లు బీహారు కరువు బాధితుల నిధికి పంపడానికి నిర్ణయించారు.

### నూతన భూమిశిస్తు బిల్లును ప్రతిఘటించండి

#### రైతాంగానికి శాసనసభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు విజ్ఞప్తి

సిరిసిల్ల, ఆగస్టు 21

రైతులపై పన్నుల భారం పెంచే దుర్బుద్ధితో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూమిశిస్తు బిల్లును ప్రతిఘటించవలసిందిగా కమ్యూనిస్టు శాసన సభ్యులు, శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు సిరిసిల్ల నియోజకవర్గ రైతాంగాన్ని ఉద్బోధించారు

శ్రీ రాజేశ్వరరావు ఈ నియోజక వర్గంలో ఏర్పాటైన అనేక బహిరంగసభలలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాకంటక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 10 వ తేదీన ...

... ప్రజలంతా ఐక్యంకావాలని రాజేశ్వరరావు గారు పిలుపునిచ్చారు.

### కొలనూరు గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశం

...

### రైతు చెల్లించిన శిస్తు ఖజానాకు చెల్లించని గ్రామ మునిసబు

#### దర్యాప్తు జరపాలని కొనూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ డిమాండ్

విజయవాడ, ఆగస్టు 24

విజయవాడ తాలూకా, కొనూరు గ్రామ కమ్యూనిస్టు శాఖ తరపున కార్యదర్శి శ్రీ ... వెంకటస్వామి యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

...

### పవిత్రతను కాపాడటానికి ... ప్రయత్నాలు

...

### పంజాబ్ ప్రభుత్వ విరాళం

చండీగఢ్, ఆగస్టు 22

...



# రేడియో

శనివారం — ఆగస్టు 26

శక 1889 ★ భాద్రపద 4

## విజయవాడ

357.1 మీ. (840 కిలో సై)

ఉదయం 6.00 వందేమాతరం. భక్తిరంజని. ప్రచారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 మాక్రిముగ్గాలు: 6.50 బజారుధరలు: 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - సీరియల్సు: 7.30 పాలవెల్లి: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వాద్య బృందము: 9.00 ప్రసార సమాప్తి.

11.45 ప్రాథమిక పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణభారతి: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం: 6.25 ప్రకటింపబడును: 6.30 వంటలీలలు: 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె: 7.30 పుస్తక సమీక్ష: 7.45 'చెట్లు'- నాటిక: 8.00 కల్పలత: 8.30 న్యూస్‌రీల్: 8.40 లలిత సంగీతం. 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం: 11.00 ఆం. వా: 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

## హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 ఢి. రిలే: 7.30 గానసుధ: 7.45 సుగమ సంగీత్: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడ వలె; 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

11.45 ప్రాథమిక పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణభారతి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - చిత్రసీమ: 2.20 ఎన్. ఎస్. శ్రీనివాసన్ - వేణువు: 3.30 బాలానందం. 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ (హైదరాబాద్ - కడపల మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యవసాయక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగు బాట: 7.30 ఢి. రిలే: 7.45 నాటిక- ఢి.రిలే: 8.00 పరివమ వృత్తం: 8.30 న్యూస్ రీల్: 8.40 చిత్రసీమ: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 అఖిలభారత సంగీతకార్యక్రమం: 11.00 ఆం. వా: 11.05 హిం. వా: 11.10 వాతావరణసూచన- జన గణ మన. ప్రసార సమాప్తి.

## కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

## విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

## హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్ర ఎక్ సే: 2.10 ఉ. వా: 2.20 సుగంసంగీత్: 2.30 బిస్మిల్లాఖాన్ - శహనాయ్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 ఎమ్. ఎస్. పెస్సే-ఖయాల్: 9.00 ఘజల్ - నాట్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 జనగణ మన. ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం. 6.40 ఆం.వా: 6.45 సంగీతామృతం 7.00 తె. వా: 7.15 సంగీత సంజరి. 7.20 కవి కుంజర భారతి కృతులు: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శీర్షిక: 1.00 ఆంగ్లం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(సాయంత్రం 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై కూడా)

సాయంత్రం 5.30 ఆంగ్లం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ తెలుగు: 6.15 వివాహ సంగీతం 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: [illegible] కార్యక్రమ వివరణ: 6.45 వి. శ్రీదేవి - గాత్రం: 7.00 తె. వా: 7.15 చిత్రగానం: 7.30 గీత మాలిక: 8.00 ఆటల సమీక్ష: 8.15 మెల్లిశై: 8.30 న్యూస్: 8.45 వాద్య సంగీతం: 9.00 ఆం: వా: 9.15 ఢిల్లీనుండి రిలే, 9.30 ఆంగ్లం: 11.00 ఆం. వా: 11.05 వాతావరణ సూచన: జన గణ మన ప్రసార సమాప్తి.

---

# తూర్పు గోదావరి జిల్లానుండి ధాన్యం ఎగుమతి ఆపాలి

## అమలాపురం తాలూకా యువజన సభ తీర్మానం

ముమ్మిడివరం, ఆగస్టు 21

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా యువజన కార్యకర్తలసభ ముమ్మిడివరంలో [illegible] అధ్యక్షతను ఈ నెల 15 వ తేదీన జరిగినది. [illegible]

[illegible]

సభ్యులు ఆయన శ్రీ బి. వి. రమణ, [illegible] స్వాతంత్ర్య దినోత్సవ [illegible] సభానంతరం "ఇన్‌కిలాబ్ జిందాబాద్" [illegible]

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

[illegible]

## స్వాతంత్ర్య దినోత్సవం

[illegible]

# యనాంపాలెం గ్రామ యువజన మహాసభ

## వాపట్ల తాలూకా యువజనసంఘ మహాసభను సన్నాహాలు

బాపట్ల ఆగస్టు 21

యనాంపాలెం గ్రామ యువజన మహాసభ ఆగస్టు 14 వ తేదీన [illegible] అధ్యక్షతన జరిగినది. [illegible]

[illegible]

(వి. వి)

## సభలు-సమావేశాలు

[illegible]

# రాజోలు సమితిలో తీవ్ర అక్రమ బదిలీ

రాజోలు, ఆగస్టు 21

తూర్పు గోదావరిజిల్లా రాజోలు పంచాయితీ సమితిలో [illegible]

[illegible]

# తూర్పుగోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ కౌన్సిల్ ఎన్నికలు

రాజమండ్రి ఆగస్టు 21

ఆగస్టు 12, 13 వ తేదీలలో రాజమండ్రి [illegible] తూర్పు గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం శ్రీ ఎ. వి. సుబ్బారావు గారి అధ్యక్షతన జరిగింది. [illegible]

[illegible]

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. పి. కృష్ణారెడ్డి ఎన్నికల [illegible]

# శ్రీకాకుళంజిల్లా ప్రాథమికోపాధ్యాయ కౌన్సిల్ సమావేశం

శ్రీకాకుళం, ఆగస్టు 22

శ్రీకాకుళంజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ జనరల్ కౌన్సిల్ సమావేశం ఆగస్టు 12, 13 తేదీలలో శ్రీకాకుళం పట్టణంలో [illegible]

[illegible]

13 వ తేదీ ఉదయం ప్రారంభమైన సమావేశంలో, జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మూర్తి బాలకృష్ణయ్య 1116 [illegible] 1137 [illegible] జిల్లా సంఘం [illegible]

[illegible]

రాష్ట్ర ఫెడరేషన్ కౌన్సిలర్లుగా శ్రీ మూర్తి బాలకృష్ణయ్య, ఎ. రామలింగస్వామి కె. సూర్యనారాయణ, కె. భీష్మాచార్యులు, [illegible] ఎన్నికైనారు.

అనంతరం [illegible] బహిరంగసభ జరిగింది

[illegible]

సభ్యులు రాష్ట్రకౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.

# మాతృభాషలో విద్యాబోధనకు విద్యావేత్తల ఆమోదం

న్యూఢిల్లీ ఆగ. 23

విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యాబోధన ప్రాంతీయ భాషల ద్వారా సాగించాలనే ప్రతిపాదనకు రాష్ట్ర విద్యామంత్రులతోపాటు కేంద్ర విద్యా సలహా సంఘంలోని విద్యావేత్తలు [illegible] తెల్పారు.

# అనకాపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు

అనకాపల్లి, ఆగస్టు 21

[illegible]

# లేఖలు

## ఇన్స్పెక్టరు పోస్టులు

[illegible]

ఇట్లు,
కె. హనుమంతరెడ్డి
కార్యదర్శి గ్రామ కమ్యూనిస్టు సమితి
[illegible]

## భీమవరం వీధిలైట్ల దుస్థితి

[illegible]

## నాగులవరం హరిజనులకు భూవసతి కల్పించాలి

[illegible]

## విశాలాంధ్ర పాఠకులకు

## ఉమ్మడి మార్కెట్ లైబ్రరి

[illegible]

## పాలకొల్లులో ఇబ్బందులు

[illegible]

---

# వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, ఆగస్టు 24

విజయవాడ రీజినల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు నేటి అందజేసిన అధికారిక సమాచారం [illegible] 28-8-67 [illegible] (ఒక క్వింటాల్ 100 కిలో [illegible] 220½ [illegible])

| | | కొత్తవి | |
|---|---|---|---|
| **ధాన్యం** | | **75 కి.** | **100** |
| సంబల్పు : | విజయవాడ మ. | 37.13 | 49.50 |
| కె. డి. డి. : | కాకినాడ | 37.13 | 49.50 |
| తి. ఇ.బి.24 | చిత్తూరు | 37.13 | 49.50 |
| అక్కుళ్ళు: | విజయవాడ | 31.13 | 41.50 |
| " | తాడేపల్లిగూడెం | 31.13 | 41.50 |
| " | కాకినాడ | 31.13 | 41.50 |
| " | ఆముదాలవలస | 31.13 | 41.50 |
| సన్న కృష్ణకాటుకలు : | | | |
| | తాడేపల్లిగూడెం | 34.13 | 45.50 |
| " | కాకినాడ | 34.13 | 45.50 |
| సన్నాలు : | ఆముదాలవలస | 34.13 | 45.50 |
| మొలకొలుకులు : | నెల్లూరు | 37.13 | 49.50 |

| | | |
|---|---|---|
| **ముడి బియ్యం** | | **100 కి** |
| తి. ఇ. బి. - 24 | | 78.02 |
| సంబల్పు : | విజయవాడ | 78.02 |
| కె. డి. డి. : | కాకినాడ | 78.02 |
| అక్కుళ్ళు: | విజయవాడ కొత్తవి | 66.50 |
| " | తాడేపల్లి గూడెం | 66.50 |
| " | కాకినాడ | 66.50 |
| " | ఆముదాల వలస | 66.50 |
| సన్న కృష్ణకాటుకలు: | | |
| " | తాడేపల్లిగూడెం | 71.93 |
| సంబల్పు : | చిత్తూరు | 78.02 |
| సన్నాలు : | ఆముదాలవలస | 78.02 |
| మొలకొలుకులు | నెల్లూరు | 78.02 |

**వేరుశనగ**

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | 118.04 |
| " | నంద్యాల | 121.00 |
| " | ఆదోని | 100.00 |
| " | విజయనగరం | 113.50 |
| పప్పు | విజయవాడ | 171.25 |
| " | నంద్యాల | 169.00 |
| " | ఆదోని | 154.00 |
| " | విజయనగరం | 160.30 |
| నూనె | విజయవాడ | 315.30 |
| " | నంద్యాల | 300.00 |
| " | ఆదోని | 312.50 |
| " | విజయనగరం | 330.00 |

**అపరాలు**

| | | |
|---|---|---|
| కందులు : | విజయవాడ | 128.00 |
| " | గుంటూరు | 140.00 |
| " | ఆముదాలవలస | 178.00 |
| మినుములు : | విజయవాడ | 180.00 |
| " | గుంటూరు | 180.00 |
| " | ఆముదాలవలస | 170.00 |
| " | విశాఖపట్నం | 145.00 |
| పెసలు | విజయవాడ | 110.00 |
| " | గుంటూరు | 145.00 |
| " | ఆముదాలవలస | 130.00 |
| శనగలు : | విజయవాడ | 170.00 |
| " | గుంటూరు | 165.00 |
| " | ఆముదాలవలస | 130.00 |

**ప్రత్తి**

| | పారం | లక్ష్మి |
|---|---|---|
| ఆదోని (ప్రత్తి) | 150.00 | 181.00 |
| " (దూది) | 365.00 | 410.00 |
| పామూరు (ప్రత్తి) | 216.00 | 160.00 |

**చింతపండు**

| | | |
|---|---|---|
| చిత్తూరు | 1 వ రకం | 300.00 |
| | 2 వ రకం | |

**జొన్నలు**

| | | |
|---|---|---|
| అనంతపురం | తెల్లవి | 58.50 |
| అనంతపురం | ఎర్రవి | 51.50 |

**బెల్లం**

| | | |
|---|---|---|
| హిందూపురంలో | 1 వ రకం | 190.00 |
| " | 2 వ రకం | 175.00 |
| " | 3 వ రకం | 165.00 |
| చిత్తూరులో | 1 వ రకం | 110.00 |
| " | 2 వ రకం | 170.00 |
| " | 3 వ రకం | 162.50 |
| అనకాపల్లిలో | 1 వ రకం | 117.50 |
| " | 2 వ రకం | 192.50 |
| " | 3 వ రకం | 175.00 |
| తాడేపల్లిగూడెం | 1 వ రకం | 210.00 |
| | 2 వ రకం | 175.00 |

**జీడిపప్పు**

| | | |
|---|---|---|
| వేటపాలెం | అమెరికన్ [illegible] | 754.54 |
| " | ఇండియన్ | 790.90 |
| " | బద్దలు | 745.45 |
| " | ముక్కలు | 563.63 |

**మిర్చి**

| | |
|---|---|
| తి. 2. ఒకటవ రకం గుంటూరు | 285.00 |
| తి. రెండవరకం " | 230.00 |
| తి. 2వ రకం 2. [illegible] | 300.00 |
| హిందూపురం 1 వ రకం | 925.0 |
| 2 వ రకం | 930.00 |

**నెయ్యి**

| | పల్లాను | దేశవాళీ |
|---|---|---|
| గుంటూరు | 970.00 | 1080.00 |
| ఒంగోలు | 990.00 | |

**కొబ్బరికాయలు**

| (వెయ్యింటికి ధరలు | కొత్తవి | పాతవి |
|---|---|---|
| విజయవాడ | 370.00 | 30.00 |
| రాజమండ్రి | 330.00 | 375.00 |
| పాలకొల్లు | 360.00 | 390.00 |

**పసుపు**

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో | కొమ్ములు | 194.75 |
| " | కామ్నాడు | 228.00 |
| " | దుంపలు | 211.00 |
| కడపలో | కొమ్ములు | 213.00 |
| " | దుంపలు | 215.00 |

**జనపనార**

| | | |
|---|---|---|
| విజయనగరం | మొదటిరకం | 11.09 |
| | రెండవరకం | 85.74 |
| | మూడవరకం | 80.88 |
| ఆముదాలవలసలో | | |
| | మొదటిరకం | 18.33 |
| | రెండవరకం | 88.00 |

## కోర్ట్ నోటీసు
(సెంట్రల్ రోడ్‌వేస్ స్టోర్సు)

Davp 798 (13) 67

విహారు క్షామ పీడితులకు
సోవియట్ కార్మిక సంఘాల విరాళం

# ఒక విమానం నిండుగా వివిధరకాల ఆహారపదార్థాలు

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అందజేత

## సఫలం సమావేశం

## బెంగాల్ బంద్
(1 వ పేజీ తరువాయి)

## ఒక పోటీ బావ్సులాయి ప్రమోగం

## తపాలా కేంద్రం, రేడియో స్టేషన్

## మంత్రుల హర్తాళ్

## ఏలూరులో దొంగ రాగితీగె పట్టుబడి

## నగరంలో నేటి సినిమాలు

Apporation Doubal
Cross
PAJAMA PARTY

# 5 అమెరికా విమానాల కూల్పివేత

హనోయ్ పై దాడులు జరిపిన సందర్భంగా

# రాజశేఖర్ పత్రికా గోష్ఠి
[1 వ పేజీ తరువాయి]

## అఖిలపక్ష వ్యతిరేక ఉద్యమాలు

## అధిక వ్యవస్థ పెంపుకై పత్తి పోరాటం

## పర్య గ్రామావరణం

# వియత్నాంపై సోషలిస్టు దేశాల ఐక్యకార్యాచరణ

అవసరమని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామమూర్తి వివరణ

## పాకిస్తాన్ నుండి ముగ్గురు భారత రాష్ట్ర ఉద్యోగుల బహిష్కరణ

## రాంచీ కోర్టు పౌరసగింపు

## రెవెన్యూమంత్రి ప్రకటన ప్రజాస్వామ్య విరుద్ధం

## త్వరలో ముర్రాక్షి ప్రకటన
(1 వ పేజీ తరువాయి)

## జపాన్ పర్యటన గురించి సోత్రప్తి

## అమెరికా రాయబారి భేటి

## శ్రీ సి. వి. నరసింహాన్ మద్రాసు రాక

# ప్రధాని కొడైకెనాల్ పయనం

మద్రాసు, ఆగస్టు 24

## ప్రకటన

కంటేటి చంద్రయ్య (విజాని)



## తంతితపాలా శాఖ

1. సికింద్రాబాదు ...
2. హైదరాబాదు ...

davp - 710 (197) / 67

## ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎం. ఏ. పరీక్షా ఫలితాలు

గ్రూపు VIII ...

ప్రథమ శ్రేణి: 379 395 433 436 481 493 530 554

## ప్రపంచ క్రీడా పోటీల్లో ఉత్తరకొరియాకు అన్యాయం

సోవియట్ జట్టు పోటీలలో పాల్గొనబోదని టాస్ ప్రకటన.

## భారత క్రికెట్ జట్టు పర్యటన విశేషాలు

పటౌడీ, వాడేకర్‌ల వివరణ

## ఇంటర్ ఫ్యాక్టరీ టేబుల్ టెన్నిస్

సింగిల్స్‌లో లక్ష్మణ్ విజయం

## కోయంబత్తూర్ పోస్టల్ సమ్మె

విరమించాలని నాయకులకు విజ్ఞప్తి

### పోలీసు ఆంక్షలు

### ప్రభుత్వ వైఖరికి సమ్మె నాయకుల నిరసన

### అమెరికా కౌలుతో రాయబారి భేటీ

### సభలు సమావేశాలు

## జాగీర్దార్లచే సాగుదారుని ఘోర హత్య

రాజస్థాన్‌లో

## హైదరాబాదుకు ఉపరాష్ట్రపతి రాక

సెప్టెంబరు 9 న

## శివసేన చర్యలకు మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ విచారం

## "త్రిపుర బంద్"

అగర్తలాలో సంపూర్ణ హర్తాళ్



## సామాన్యులకు విజ్ఞాన శాస్త్రం

| | | | |
|---|---|---|---|
| 1. లోకాంతర యానం | — కాంటీసెల్లిన్ | 238 | 7-20 |
| 2. మీకు తెలుసా | — ఇలిన్ & సెగాల్ | — | 4-80 |
| 3. అణుబాంబు ప్రేలుడు ప్రపంచ వ్యాపిత ప్రమాదం | — కావిన్ | 150 | 0-60 |
| 4. మనకు వినబడని ధ్వనులు | — కృద్యాశ్నేవ్ | 160 | 0-60 |
| 5. జంతుశాస్త్రం | — వి.వలాజోవ్ | 350 | 2-55 |
| 6. సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులు అదుపులోనికి తెచ్చుట | — ఓ. ఙ్దనోవ్ | 110 | 0-55 |
| 7. చక్షువు జగచ్చక్షువు | — యస్. వావిలోవ్ | 159 | 0-90 |

పోస్టేజి అదనం - ప్రచురణ:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్

ADMARK